


# ఆకలి

డా॥ ఈరంకి సీతారామ ప్రసాద్

**2004** సంవత్సరం

కార్తీక మాసంలో ఒకరోజు –

ఉదయం వేళ –

బంజారాహిల్స్ రోడ్ నెంబరు 19లో పెద్ద బంగళా –

మెయిన్ గేటుకు మెరిసే ఇత్తడి అక్షరాలతో డా. శ్రీరామ్, సైకియాటిస్ట్ అనే బోర్డు.

బంగళా లోపల ఒక విశాలమైన గదిలో ఎయిర్ కండిషనర్ నిశ్శబ్దంగా తన పని చేసుకుపోతోంది.

డా. శ్రీరామ్ సూట్ వేసుకొని రిస్ట్‌వాచ్ చూసుకున్నాడు.

పది.. పది.

ఫ్లైట్ సరిగ్గా పన్నెండు గంటలకు. ఆ ఫ్లైట్‌లో బయలుదేరి ఢిల్లీ వెళ్ళి అక్కడినుంచి ఫ్రాంక్‌ఫర్ట్ వెళ్ళాలి. అతను ఒక అంతర్జాతీయ సదస్సుకు హాజరుకావాల్సి వుంది.

అదే సమయంలో శ్రీరామ్‌కు ఒక ముఖ్యమైన వార్త చెప్పడానికి అతని రాకకోసం పర్సనల్ అసిస్టెంట్ కార్తీక్ ఎయిర్‌పోర్టులో ఎదురు చూస్తున్నాడు.

సెల్ మోగింది.

''హలో శ్రీరామ్ హియర్''

''సార్! నేను కార్తీక్‌ని''

''కార్తీక్! నేను బయలుదేరుతున్నాను''

''సార్! మీకొక ముఖ్యమైన విషయం చెప్పాలి''

''ఏమిటి?''

''మనం ఎన్నో సంవత్సరాలుగా వెతుకుతున్న విజయలక్ష్మి గారి ఆచూకీ తెలిసింది.''

''నిజమా!'' శ్రీరామ్ నమ్మలేకపోయాడు.

''అవును సార్! అయితే విజయలక్ష్మి గారు పోయారు. వారి అమ్మాయి ఈ ఊళ్ళోనే వుంటున్నారు. విజయలక్ష్మి గారు కుటుంబంతో సహా ముంబాయి నుంచి ఇక్కడకు రెండు సంవత్సరాల క్రితం మకాం మార్చారట.''

శ్రీరామ్ ఆలోచిస్తున్నాడు. ఒక నిర్ణయానికి వచ్చి –

''సరే! ఫ్లైట్ టికెట్ నీ వద్దనే వుంది కదా! వెంటనే కాన్సిల్ చేయి, నేను సమావేశానికి వ్యక్తిగత కారణాల వలన హాజరుకాలేకపోతున్నానని జర్మనీకి టెలెక్స్ పంపించు''

''సార్!...''

''నేను చెప్పినట్లు చెయ్యి''

సెల్ ఆఫ్ చేశాడు.

శ్రీరామ్ ముఖంలో ఆనందం, దానితో దోబూచులాడే అలసట. శ్రీరామ్ అప్రయత్నంగా నిలువుటద్దంలో తనని పరిశీలనగా చూసుకున్నాడు. ముఖంలో ముడతలు ఏర్పడుతున్నాయి. చెంపలు నెరిశాయి. నుదుటిమీద జుత్తు కూడా నెరిసిపోయి నీకు వయసు మీదపడుతోంది అని హెచ్చరిస్తున్నట్లు వుంది. ఒత్తుగా వుండే జుత్తు పలచబడి సాధించిన జీవితానుభవాన్ని సూచిస్తోంది. అతను సోఫాలో కూర్చుని రిలాక్స్‌డ్‌గా తల వెనక్కివాల్చి కళ్ళు మూసుకున్నాడు.

అతని ఆలోచనలు ముప్పయి అయిదు సంవత్సరాలు వెనక్కి వెళ్ళాయి.

***

శ్రీరామ్ ఎం.బి.బి.ఎస్. పాసైన తొలిరోజులు –

ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రిలో మెడికల్ ఆఫీసర్‌గా ఉద్యోగం వచ్చింది. పోస్టింగ్ ఏలూరు – విజయవాడ రహదారికి ఆనుకుని వున్న రాజుగారి పాలెం అనే గ్రామంలో.

చదువుకున్న వాళ్ళకి పల్లెటూళ్ళంటే చిన్నచూపు. శ్రీరామ్‌కి కూడా అంతే. అయితే, ఆ ఊరు చూడగానే శ్రీరామ్‌కున్న దురభిప్రాయాలన్నీ పోయాయి. పరిశుభ్రమైన, విశాలమైన వీధులు, ఒత్తయిన పురాతన భవనాలు, వాటికి ధీటుగా మేడలు, ప్రతి ఇంటిలోనూ కనిపించే గార్డెన్లు, రంగురంగుల పువ్వులు, పచ్చని చేలూ, కొబ్బరిచెట్లూ, శతాబ్దాల నాటి వేణుగోపాలస్వామి గుడి... గుడి ఆవరణలోని నూరు వరహాల చెట్లూ –

విశాలమైన వసారాలు, నేలపై పరచిన తివాచీలు, వసారాలలో వేలాడే నీలం గాజుకుప్పెలు, గోడలకు తగిలించిన కత్తులు, డాళ్ళు, మేజాబల్లల మీద నిలబెట్టిన ఇత్తడి విగ్రహాలు, ఒకప్పటి వైభవాన్ని చాటిచెప్పే అపూర్వ కళాఖండాలు... శ్రీరామ్‌కు అంతా వింతగా వినిపించాయి. అంతకంటె ఆకట్టుకొన్నది జ్యోత్స్న అపూర్వ సౌందర్యం. శ్రీరామ్ ఆమె అందానికి నివ్వెరపోయాడు.

ఒకప్పుడు ఆ ఊరు లక్ష్మీంపతిరాజు గారిది. ఆ వంశంలో ఆరవ తరానికి చెందిన కనకరాజుగారు ప్రస్తుతం ఆ ఊరి పెద్ద. బక్కపల్చగా ఎత్తుగా వుండే రాజుగారు ఎప్పుడూ మల్లెపువ్వు వంటి బట్టలు కట్టుకునేవారు. తెల్లని గుబురు మీసాలు, చెరగని చిరునవ్వు ఆయన ప్రత్యేకతలు. మనిషిని చూసి అంచనా వేయడంలో ఆయనకు ఆయనే సాటి.

శ్రీరామ్ ఆ ఊరు వచ్చిన నెలరోజులకు –

ఒకనాడు – రాజావారి మనవరాలు జ్యోత్స్నకు జ్వరం బాగా ఎక్కువగా వుందని ఒకసారి వచ్చి చూడమని కబురు వస్తే శ్రీరామ్ మొదటిసారిగా రాజావారి భవంతిలోకి అడుగుపెట్టాడు. కొద్దిగా నాచుపట్టి సున్నం వెలసిన పిట్టగోడలు, పాత కాలపు ఇళ్ళనుంచి వచ్చే ఒకవిధమైన వాసన, విశాలమైన వసారాలు, నేలపై పరచిన తివాచీలు, వసారాలలో వేలాడే నీలం గాజుకుప్పెలు, గోడలకు తగిలించిన కత్తులు, డాళ్ళు, మేజాబల్లల మీద నిలబెట్టిన ఇత్తడి విగ్రహాలు, ఒకప్పటి వైభవాన్ని చాటిచెప్పే అపూర్వ కళాఖండాలు... శ్రీరామ్‌కు అంతా వింతగా వినిపించాయి. అంతకంటె ఆకట్టుకొన్నది జ్యోత్స్న అపూర్వ సౌందర్యం. శ్రీరామ్ ఆమె అందానికి నివ్వెరపోయాడు. సౌందర్యం దైవాంశమని, అది ఎక్కడ వున్నా అభినందించాల్సిందే అని శ్రీరామ్ అభిప్రాయం.

శ్రీరామ్ మొదటిసారిగా రాజావారిని ఆ భవంతిలోనే చూశాడు. జ్యోత్స్నను పరీక్షించడం.. మందులు వ్రాసి ఇవ్వడం పూర్తయింది. తిరిగి వస్తూంటే శ్రీరామ్ దృష్టి ఒక మూలగా వున్న చదరంగం బల్లమీద పడింది. దంతంతో చేసిన చదరంగం పావులను ఆసక్తిగా గమనిస్తుంటే రాజుగారు అడిగారు.

''మీకు చదరంగం వచ్చా?''

''భలేవారే! చదరంగం అంటే నాకు పిచ్చి''. ఆ క్షణంలో తెలియలేదు శ్రీరామ్‌కు ఆ చదరంగమే తనను రాజుగారి కుటుంబానికి ఆత్మీయుడిగా చేస్తుందని. ప్రతి సాయంత్రం విధిగా శ్రీరామ్ రాజుగారి భవంతికి వచ్చి ఆయనతో చదరంగం ఆడేవాడు. కొన్ని మాసాలు గడిచాయి. శ్రీరామ్ అంటే రాజుగారికి వల్లమాలిన అభిమానం ఏర్పడింది. అతనిని శ్రీరాముడుగా పిలిచేవారు. రాజుగారంటే శ్రీరామ్‌కు గౌరవం.

రాజుగారి కొడుకు భూపతి. శ్రీరామచంద్ర మూర్తి ఇట్లా అవతరించాడా? అన్నట్లు వుండేవాడు. ఒక్కక్షణం తండ్రిని విడిచి వుండలేడు. అనుక్షణం ఆయనను కంటికి రెప్పలా చూసుకొనేవాడు. అతనే తండ్రికి స్వయంగా మందులు ఇచ్చేవాడు. ఆ ఇంటిలో రాజువారి తమ్ముళ్ళు ఇద్దరు వుండేవారు. వారు పొలం వ్యవహారాలు చూసుకునేవారు. వాళ్ళు ఎప్పుడోగాని కనిపించేవారు కాదు.

ఆ భవంతిలోని అతిగొప్ప ఆకర్షణ – జ్యోత్స్న. ఆమె రాజుగారి మనవరాలుగానే శ్రీరామ్‌కు తెలిసింది గాని భూపతి కూతురని చాలా కాలానికిగాని శ్రీరామ్‌కు తెలియలేదు. ఆమె సాధారణంగా బయటవారికి కనిపించదు. విచిత్రం ఏమిటంటే శ్రీరామ్ రాజుగారితో చదరంగం ఆడేటప్పుడు, రాజుగారి వాలుకుర్చీ చేతిమీద కూర్చుని తాతకు ఎత్తులు చెప్పేది. తాత, మనవరాలు ఒకటై శ్రీరామ్‌కు చెక్ చెప్పాలని చూసేవారు. వారి జీవితాలకు చెక్ చెప్పేవాడు వాళ్ళ సన్నిహితుడేనని వారికి తెలియదు.

జ్యోత్స్నను ఆఖరుసారిగా చూసిన రోజు శ్రీరామ్‌కు బాగా గుర్తుంది. ఆరోజు మధ్యాహ్నం ఆసుపత్రిలో డ్యూటీ ముగించుకొని నడిచి వస్తున్నాడు. బాగా ఎండగా వుంది. అతను రాజుగారి భవంతి ముందునుంచే వెళ్ళాలి. కోట గోడ వంటి ఎత్తయిన రాతి ప్రహరి, దానిమీద వాలి, గాలికి తలలు ఊపుతున్న బోగన్ విల్లా కొమ్మలు. ఎర్రని పూలు. నడినెత్తిన ఎండకు కిందికి జారినట్లు వున్న కొమ్మల నీడలు, లోపల – వీధి గోడకు కొద్దిదూరంలో ఎత్తయిన భవనం. వీధిలోంచి స్పష్టంగా కనిపించే ఆ భవనం మేడ మీద గదిలోని పెద్ద నిలువు కిటికీ. ఆ కిటికీ ఊచ పట్టుకొన్న ఒక తెల్లని సుకుమారమైన చేయి. మెరుస్తున్న వేలి ఉంగరాలు... చేతికి వజ్రపు గాజులు. పాల వంటి తెల్లని చీరను ధరించి శూన్యంలోకి చూస్తున్న అపూర్వ సౌందర్యరాశి.

శ్రీరామ్‌కు ఉస్మానియాలో ఎం.డి. సీటు వచ్చింది. కొద్దిరోజులలో ఆ ఊరు వదిలి వెళ్ళాలి. నాలుగయిదు రోజులుగా పని ఒత్తిడివలన రాజుగారి భవంతికి వెళ్ళడం శ్రీరామ్‌కు కుదరలేదు.

ఆరోజు శ్రీరామ్‌కు బాగా జ్ఞాపకముంది. సాయంత్రం మూడున్నర గంటలకు రాజుగారి ఇంటినుంచి కబురు వచ్చింది. ఆ సాయంత్రం తప్పనిసరిగా ఒకసారి వచ్చి వెళ్ళమని. వచ్చేటప్పుడు మెడికల్ చెస్ట్‌ను మరచిపోకుండా వెంట తీసుకురమ్మనమని. మెడికల్ చెస్ట్ ఎందుకో శ్రీరామ్‌కు అర్థం కాలేదు. ఎవరికైనా ఒంట్లో బాగాలేదేమోననుకొన్నాడు. ఎటూ శ్రీరామ్ ఒకసారి రాజుగారి భవం

తికి వెళ్ళి ఆయన వద్ద సెలవు తీసుకోవాలి అనుకుంటున్నాడు. అతను బయలుదేరుదామనుకునేటప్పటికి ఉరుములు, మెరుపులతో జడివాన మొదలయ్యింది. గంటసేపటికి గాని వాన తగ్గలదు. శ్రీరామ్ రాజుగారి భవంతికి బయలుదేరాడు. అతను వెళ్లే దారిలోనే ఉంది వేణుగోపాలస్వామి గుడి. ఆ ఆలయ గోపురం చాలా ఎత్తు. వానకు ఆ గోపురం తడిసిపోయి కొత్త అందాలను చూపిస్తోంది. ఆ గోపురం మీద కాపురం వుంటున్న గువ్వలు, పావురాలు, రామచిలుకలు... ఆ గోపురం వెనక పడమటి ఆకాశంలో కనిపిస్తున్న నల్లని మబ్బులకు బంగారం అంచునిచ్చే సూర్యకిరణాలు... పూలవాసన మోసుకొచ్చే చల్లని గాలి... ప్రకృతి ఎంతో మనోహరంగా వుంది.

శ్రీరామ్ భవంతి గేటు దాటి లోనికి ప్రవేశించేసరికి నౌకరు ఎదురు వచ్చాడు. ''అయ్యగారు మేడ మీద వున్నారు. మిమ్మల్ని అక్కడకు పంపించమన్నా రు'' సాధారణంగా సాయం త్రం వేళల్లో తను వెళ్ళేసరికి తోటలో వాలుకుర్చీలో కూ ర్చుని రామాయణం చదువుతూ కనిపించే రాజుగారు ఆరోజు మేడమీద ఎందుకున్నారో, తనని అక్కడకు రమ్మనమని ఎందుకు కబురు చేశారో శ్రీరామ్‌కు ఆ క్షణం తెలియదు. శ్రీరామ్ మేడమీదకు వెళ్ళాడు.

అయితే ఆరుబయట డాబా మీద, అదే దృశ్యం. పడక కుర్చీలో రాజుగారు. చేతిలో రామాయణం. టీపాయ్ మీద చదరంగం బల్ల... పక్కన చేతులు కట్టుకుని నిలుచున్న భూపతిరాజు.

''రండి శ్రీరాముడుగారూ! ఆసుపత్రి నుంచి సరాసరి వస్తున్నట్టున్నారు'' శ్రీరామ్ చేతిలోని మెడికల్ చెస్టు చూసి తృప్తిపడినట్లు తల ఆడించి ఏమీ ఎరగనివాడిలా ప్రశ్న.

కాస్సేపు లోకాభిరామాయణం మాట్లాడుకొన్నాక వారిద్దరి చదరంగం ఆట మొదలయ్యింది. జ్యోత్స్న కనిపించలేదు. ఆమెకు ఏదో పని అప్పగించానని రాజుగారు చెప్పారు. అరగంట గడిచింది. రాజుగారి ఎత్తుకు పైఎత్తు ఎలా వేయాలా? అనే ఆలోచనలో మునిగిపోయాడు శ్రీరామ్. హఠాత్తుగా అతని భుజం మీద రాజుగారి చెయ్యి పడింది. ఒక్కసారిగా ఉలిక్కిపడి చూశాడు. రాజుగారిలో ఏనాడూ కనిపించని కంగారు, ''లేచి నాతో రండి, టైమ్ లేదు'' అన్నారు. ఆయనలో అంత కంగారు ఎందుకో శ్రీరామ్‌కు అర్థంకాలేదు. ఆయన వెనకే మౌనంగా నడిచాడు. కింద తోటలో ఏదో గొడవ జరుగుతోంది. శ్రీరామ్ కిందకు చూశాడు. భూపతి ఎవరితోనో వాదిస్తున్నాడు. అతని చుట్టూ మనుషులు. అతని మాటల ధోరణి వింటూంటే వచ్చిన వారిని త్వరగా పంపించేసి మేడపైకి రావాలని తొందరపడుతున్నట్లుగా వుంది. ఆ మనుషులను రాజుగారే ఏర్పాటు చేసివుంటారని, ఆ తర్వాత గాని శ్రీరామ్ ఊహించలేకపోయాడు.

రాజుగారు శ్రీరామ్‌ని తన గదిలోకి తీసుకువెళ్ళారు. మెడికల్ చెస్ట్ పందిరిమంచం మీద పెట్టి దానిని తెరవమన్నారు. రాజుగారు చుట్టూరా పరిశీలనగా చూసి... ఎవరూ గమనించడం లేదని నిర్ధారణ చేసుకుని సడెన్‌గా పందిరి మంచానికి వున్న ఒకబలమైన కొయ్య స్తంభం మధ్యభాగాన్ని పైకి ఎత్తి, కింది భాగంలో వున్న ఇత్తడి సోల వంటి దానిలోంచి ఒక గుడ్డ మూటను తీసి తిరిగి స్తంభాన్ని యథాప్రకారం పెట్టేశారు. లాల్చీ జేబు

## బాయ్‌ఫ్రెండ్స్ ఎక్కువ

వీడియో ఆల్బమ్స్‌లో సెక్సీగా కనిపించే నందిని సింగ్ మొదటిసారిగా డేవిడ్ ధావన్ 'ఏక్ ఆవుర్ ఏక్ గ్యారా' లో నటించింది. ఆ సినిమా బాగానే ఆడినా నందినిని ఎవరూ పట్టించుకోలేదు. ఆ తరువాత ఒకటి రెండు సినిమాల్లో డాన్స్‌లు చేయడం తప్ప నందినికి ఏ అవకాశాలూ రాలేదు. సినిమా ఫీల్డ్‌పై ఆశతో ఆమె ఎయిర్ హోస్టెస్ ఉద్యోగం వదులుకుని వచ్చింది. జెట్ ఎయిర్‌వేస్‌లో మూడేళ్ల కెరీర్‌ను సినిమా పిచ్చి మింగేసింది. అయినా పట్టు వదలకుండా నందిని కృషి చేస్తే టీవీ సీరియల్స్ కేసర్, కావ్యాంజలిలో అవకాశాలు వచ్చేసరికి రెండునెలల్లో ఆమె బుల్లితెర స్టార్‌గా మారిపోయారు. ఫాస్ట్‌గా వుండే నందినికి బాయ్‌ఫ్రెండ్స్ కూడా ఎక్కువే. బాలీవుడ్‌లో లాగే ఇప్పుడు టీవీ ఇండస్ట్రీలో కూడా గాసిప్స్ పెరిగాయి. ఎయిజాజ్ ఖాన్ అనే నటుడితో నందిని ఎఫైర్ గురించి ఇప్పుడు ఒకటే కథలు.



లోంచి ఒక కవరు తీసి దానిని, మూటను శ్రీరామ్ మెడికల్ చెస్ట్‌లో పెట్టేసి దానిని మూసివేయమన్నారు. ఇదంతా రెండు నిముషాలలో జరిగింది. శ్రీరామ్‌కు ఏమీ అర్థం కాలేదు.... అయితే ఆ మూటలో నగలు వుండవచ్చని మాత్రమే ఊహించగలిగాడు.

"ఆ కవరులో ఉత్తరం ఉంది. అది మీకే! చదవండి. అన్ని వివరాలూ అందులో వున్నాయి. అందులో వున్నట్లు చెయ్యండి.... చాలు. ఇక్క జరిగిన దాని గురించి బయట మాట్లాడకండి. ఇది మన ఇద్దరి మధ్యే వుండాలి. రండి పోదాం"

తిరిగి యథాప్రకారం ఆ ఇద్దరూ చదరంగం ఆటలో మునిగిపోయారు. ఆట ఆడుతున్నా శ్రీరామ్ మనస్సులో ఆ సంఘటనే మెదులుతోంది. రాజుగారు మాత్రం ఏమీ జరగనట్టు ప్రశాంతంగా వున్నారు. అయిదు నిమిషాలు గడిచాయి. భూపతి పైకి వచ్చాడు. వాళ్ళిద్దరికేసి పరిశీలనగా చూసి సంతృప్తిపడ్డట్లు కనిపించాడు.

తన రూమ్‌కు తిరిగి వచ్చిన శ్రీరామ్ రాజుగారి ఉత్తరం చదివాడు.

శ్రీరాముడు గార్కి,

ఆశీస్సులు.

ఈ మూటలో వజ్రాల నగలు వున్నాయి. దయచేసి ముందు వాటిని భద్రపరచండి. అవి చాలా విలువైనవి. డబ్బు రూపంలో కాదు. ఆప్యాయత, అనురాగాల కొలతలలో -

ఇవి నా భార్య నగలు. వీటిని ఆమె పుట్టింటివారు పెట్టారు. ఆ రోజులలోనే వీటి ఖరీదు పాతిక లక్షల రూపాయలు. తల్లి నగలు కూతురుకే చెందాలనేది ఆవిడ ఆఖరి కోరిక. మా అమ్మాయి విజయలక్ష్మి తను ప్రేమించిన వాడితో వెళ్ళిపోయి పెళ్ళి చేసుకుని వర్ణసంకరం చేసింది. మా అమ్మాయి మీద దిగులుతో మా ఆవిడ మరణించింది. మా అమ్మాయి ఇప్పుడు హైదరాబాద్‌లో వుంటోంది. ఆమె చిరునామా కింద వ్రాస్తున్నాను. దయచేసి ఈ నగల మూటను భద్రంగా ఆమెకు అందజేయ ప్రార్థన... జాగ్రత్త సుమా! మీకు శ్రమ ఇస్తున్నందుకు క్షమించండి.

బాబూ! మన కళ్ళకు కనిపించేదే వాస్తవమని నమ్మే పిచ్చిమనుషులం మనం. మా అబ్బాయి భూపతి అందరి దృష్టిలోనూ బుద్ధిమంతుడు. నిజానికి - వాడు మనిషి రూపంలో వున్న రాక్షసుడు. ఈ విషయం ఎవరికి చెప్పినా నమ్మరు. వాడికి లేని దుర్వ్యాసనం లేదు. కొండంత ఆస్తిని హారతి కర్పూరంలా హరింపజేయడంలో వాడిని మించినవాడు లేడు. వాడి కన్ను ఈ నగల మీద పడింది. ఈ నగలకోసం ఇల్లంతా ప్రతీ అంగుళం గాలించినా కనిపెట్టలేకపోయాడు. ఈ నగలకోసం నన్ను చిత్రహింసలు పెట్టాడు. నగలు మా అమ్మాయి పట్టుకుపోయిందని చెప్పినా వాడు నమ్మలేదు. వీటిని ఇంట్లోనే ఎక్కడో దాచానని వాడి అనుమానం.

వీటిని ఏక్షణమైనా ఇల్లు దాటించేస్తానేమోనని నీడలా నా వెంటే వుంటున్నాడు. మీరు పై చదువులకు హైదరాబాద్ వెళ్ళిపోతున్నారని తెలిసింది. మీరు ఈ ఊరినుంచి వెళ్ళే ముందరే ఈ నగలు మీకివ్వాలని ఆలోచించాను.

బాబూ! మీరు ఉత్తములు. మిమ్మల్ని కన్నవారు అదృష్టవంతులు. ఈ ముసలివాడి కోరిక మీరు తప్పక తీరుస్తారని ఆశిస్తూ!

శెలవ్

ఇట్లు

క. కనకరాజు వ్రాలు

ఆ తరువాత కొద్దిరోజులకు - శ్రీరామ్ హైదరాబాద్ వచ్చేశాడు. రాజుగారు తనమీద పెద్ద బాధ్యతే పెట్టారు అనుకొన్నాడు శ్రీరామ్. ఆయనకు తనమీద వున్న నమ్మకానికి అతను చాలా ఆశ్చర్యపోయాడు. కోట్ల విలువచేసే నగలను ఒక వ్యక్తిని నమ్మి అప్పగించడమా? ఎవరైనా నమ్ముతారా?

హైదరాబాద్ రాగానే శ్రీరామ్ చేసిన మొదటి పని - రాజుగారు వ్రాసిన చిరునామా ప్రకారం ఆయన కూతురు విజయలక్ష్మి ఇంటికి వెళ్ళడం. విజయలక్ష్మికి కుందన్‌బాగ్‌లో పెద్ద బంగళా వుంది. శ్రీరామ్ కళ్ళకు అది ఏ సినిమా హీరోయిన్ బంగళాయో అన్నట్లుగా వుంది.

శ్రీరామ్‌కు విజయలక్ష్మి ధనలక్ష్మి అవతారం వలె దర్శనమిచ్చింది. ఆమె భర్త గ్రానైట్ వ్యాపారం, రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నాడట. శ్రీరామ్ చెప్పినదంతా ఆవిడ శ్రద్ధగా విన్నది. ఆవిడ ముఖంలోని భావాలు చదవాలని ప్రయత్నించి, అతను విఫలమయ్యాడు. తన గోడు ఒక పాలరాతి శిల్పం ముందు వెళ్ళబోసుకున్న అనుభూతిని అతను పొందాడు. ఒకటి మాత్రం నిజం - ఆవిడ ముక్తసరి మనిషి.

"వాళ్ళనే కాదనుకొని వచ్చేశాను. ఆ నగలు నాకొద్దు. నాకూ ఆత్మాభిమానం వుంది. మీకు అవి ఎవరిచ్చారో వాళ్ళకే తిరిగి ఇచ్చివేయండి. ఈ పని మీదే అయితే మళ్ళీ మీరు ఇక్కడికి రానవసరం లేదు. మీరు బయలుదేరవచ్చును"

శ్రీరామ్‌కు లాగి ముఖంమీద కొట్టినట్లయింది. అవమాన భారంతో ముఖం కందగడ్డలా అయింది. అతను బయటకు వచ్చేశాడు. వెనకాల సింహద్వారం మూసేసిన చప్పుడు గట్టిగా వినిపించింది. 'నిన్ను మా ఇంట్లోంచి గెంటేశాము! గుర్తించు!' అన్నట్టుగా వుంది ఆ చప్పుడు. శ్రీరామ్‌కు తన పరిస్థితిపై తనకే జాలివేసింది. ఈ శ్రమ, అవమానం తను ఎందుకు భరించాలి? వెంటనే రాజుగారి పాళెం వెళ్ళి నగలు వెనక్కి ఇచ్చివేయాలని తీర్మానించుకున్నాక అతని గుండె తేలిక అయింది.

ఆ మరునాడు -

శ్రీరామ్ రాజుగారి భవంతికి వెళ్లేటప్పటికి ఆ భవనం బయట, లోపల గుంపులుగా జనం. ఏం జరిగిందో శ్రీరామ్‌కు అర్థం కాలేదు. జనాన్ని తప్పించుకొని లోనికి వెళ్ళాడు. ఆరుబయట తోటలో పెద్ద బల్లమీద కాశ్మీరు శాలువా మీద రాజుగారి శవం. పక్కనే గుండెలు బాదుకొంటూ ఏడుస్తున్న భూపతి. శ్రీరామ్‌ను చూస్తూనే "వచ్చారా! డాక్టర్ గారూ! మా నాన్న మమ్మల్ని అన్యాయం చేసిపోయాడు" అంటూ అతనిని పట్టుకొని శవం దగ్గరికి తీసుకుపోయాడు. ఊహించని సంఘటనకు శ్రీరామ్ మతిపోయింది. ఎలాగో మనసు స్థిమితపరచుకొని రాజుగారి ముఖాన్ని పరిశీలనగా చూశాడు. ఇంతలో - గాలికి, మెడవరకు కప్పిన తెల్లని గుడ్డ తొలగింది. శ్రీరామ్ గుండె జల్లుమంది. తను చూస్తున్నది నిజమా? అబద్ధమా? అనిపించింది. రాజుగారి కంఠం చుట్టూ రెండు చేతుల వేళ్ళ గుర్తులున్నాయి. భూపతి కంగారుగా ముందుకు వంగి కంఠం చుట్టూ గుడ్డని తిరిగి కప్పేశాడు. శ్రీరామ్ చేష్టలుడిగి నిలబడిపోయాడు. తిరిగి భూపతి ఏకపాత్రాభినయం మొదలైంది. భూపతి ప్రవర్తన చూస్తే అతనికి కొద్దిపాటి మతి చలించిందేమోనన్న అనుమానం శ్రీరామ్‌కి కలిగింది. భూపతి శ్రీరామ్ రెండు చేతులూ పట్టుకొని మళ్ళీ ఏడవడం మొదలుపెట్టాడు. అప్పుడు శ్రీరామ్ గమనించాడు భూపతి వేలి గోళ్ళకు అంటుకొన్న చర్మం పోగులు. ఇవేమీ గమనించని జనం రాజుగారు అనారోగ్యం వల్ల మరణించారనీ.. భూపతికి పెద్దకష్టమే వచ్చిందని వాపోతున్నారు. కొందరు రాజుగారి ఔదార్యాన్ని, మరికొందరు భూపతి మంచితనాన్ని పొగుడుతూ యథాశక్తి తమ సానుభూతి చూపిస్తున్నారు.

శ్రీరామ్ మెదడు షాక్ నుంచి కోలుకొని పనిచెయ్యడం మొదలుపెట్టింది. భూపతిని వదిలించుకుని అక్కడినుంచి బయటపడ్డాడు. తోటలోకి నడిచి ఒక చెట్టుకింద కూర్చుని ఆలోచిస్తున్నాడు. భూపతి ఎంత పని చేశాడు. కన్నతండ్రినే కర్కోటకంగా చంపాడు. నిజంగా వాడు నరరూప రాక్షసుడే... ఈ నగల బరువు వదలించుకుందామని వస్తే ఇలా జరిగిందేమిటి? ఇప్పుడు తను ఏం చెయ్యాలి? భూపతి హంతకుడు. ఈ భయంకర రహస్యం తనకొక్కడికే తెలుసు. భూపతి హంతకుడని నిరూపించడానికి బలమైన సాక్ష్యాలే వున్నాయి. ఒక డాక్టర్‌గా, చదువుకున్న వాడిగా - ముఖ్యంగా ఒక మనిషిగా తనేం చేయాలి? పోలీస్

శ్రీరామ్ గుండె జల్లుమంది. తను చూస్తున్నది నిజమా? అబద్ధమా? అనిపించింది. రాజుగారి కంఠం చుట్టూ రెండు చేతుల వేళ్ళ గుర్తులున్నాయి. భూపతి కంగారుగా ముందుకు వంగి కంఠం చుట్టూ గుడ్డని తిరిగి కప్పేశాడు. శ్రీరామ్ చేష్టలుడిగి నిలబడిపోయాడు.

రిపోర్ట్ ఇచ్చి భూపతిని పట్టించడమా? లేక నాకెందుకని నా దోవన నేను వెళ్ళిపోవడమా? ఈ నగల సంగతేమిటి? ఎవరికి ఇవ్వాలి.... రాజుగారి కోరికను ఎలా నెరవేర్చాలి?... ఇలా చాలాసేపు ఆలోచించి చివరకు పోలీస్ రిపోర్టు ఇవ్వడానికే నిశ్చయించి లేచి నిలబడేసరికి మరొక వింత దృశ్యం – భూపతి పిచ్చిపట్టినట్లు అరుస్తూ, గెంతుతూ, నేల మీద దొర్లుతూ, బట్టలు చింపుకుంటూ జనం మీద రాళ్ళు రువ్వుతూ పరిగెత్తుకుంటూ ఎటో వెళ్ళిపోతున్నాడు. అతనిని పట్టుకుందామని అతని వెనకే పరుగెడుతున్న భూపతి కూతురు జ్యోత్స్న, బాబాయిలు, స్నేహితులు. ఒక డాక్టర్‌గా భూపతి మానసిక స్థితిని శ్రీరామ్ అంచనా వేయగలిగాడు – భూపతికి నిజంగానే పిచ్చిపట్టింది. అది నటన ఎంతమాత్రం కాదు.

చాలా సంవత్సరాలు గడిచాయి –

ఈలోగా దేశంలో, ప్రపంచంలో ఎన్నో మార్పులు...

శ్రీరామ్ ఎం.డి. పాసయ్యాడు. సైకియాటిస్ట్‌గా ఎంతో పేరు తెచ్చుకున్నాడు. ఎన్నో పదవులు, బిరుదులు, బహుమతులు, సన్మానాలు. ఎన్నో దేశాలు తిరిగాడు. ఎందరో మనుషుల్ని, మనస్తత్వాల్ని చదివాడు. ఎక్కడ తిరిగినా ఏం చేసినా రాజుగారు అప్పగించిన బాధ్యత మరచిపోలేదు – కాని ఎలా?

శ్రీరామ్ పరిశోధనల నిమిత్తం అమెరికాలో మూడు సంవత్సరాలు గడిపి ఇటీవలే మాతృదేశం తిరిగి వచ్చాడు. రాగానే తిరిగి అన్వేషణ మొదలయ్యింది. విజయలక్ష్మి మనసు మారిందేమో? ఇప్పుడైనా ఆ నగలు తీసుకుంటుందేమోనని ఆశ! విజయలక్ష్మి భర్త ఆ బంగళాను చాలా సంవత్సరాల క్రితమే అమ్మేసి కుటుంబంతో సహా బొంబాయి వెళ్ళిపోయాడని మాత్రమే తెలిసింది. ఆ తర్వాత ఆ కుటుంబం గురించి ఏమీ తెలియరాలేదు.

***

శ్రీరామ్‌కు కార్తీక్ ఇచ్చిన ప్రాథమిక వివరాలు ఇలా వున్నాయి. విజయలక్ష్మి కూతురు పార్వతి అంటే కనకరాజుగారి మనవరాలు. రాజ్‌భవన్ రోడ్డులో రైలు పట్టాలకు దగ్గరగా వున్న మురికివాడలోని పూరి గుడిసెలో కాపురం వుంటోంది. శ్రీరామ్ మొదలు ఈ విషయం నమ్మలేకపోయాడు. అంత ఆస్తిపరురాలు ఇలాంటి దిక్కుమాలిన జీవనం చెయ్యడానికి కారణం ఏమిటి? నిజంగా ఆమె విజయలక్ష్మి కూతురేనా? కార్తీక్ ఇచ్చిన పూర్తి వివరాలు శ్రీరామ్ అనుమానాలను తొలగించాయి. విజయలక్ష్మి భర్త వ్యాపారంలో ఆర్జించినదంతా హిందీ సినిమాల నిర్మాణంలో పెట్టి సినిమాలు తీసి చేతులతోపాటు ఒళ్ళు కూడా కాల్చుకున్నాడని, భర్త పోయాక విజయలక్ష్మి కూతురుతో సహా హైదరాబాదు వచ్చి తెలుగు సినిమాలలో తల్లి పాత్రలకు నటిగా మారుదామని ప్రయత్నించినా, ఫలించలేదు. చివరకు కేన్సర్‌తో మరణించింది. ఇప్పుడు పార్వతి, ఆమె భర్త అపార్టుమెంట్ల నిర్మాణంలో ఇటుకలు మోసే రోజువారీ కూలీలుగా పనిచేస్తున్నారు. ఆ పనికి కూడా విపరీతమైన పోటీ. పని దొరకడం దళారీల దయమీద ఆధారపడి వుంటుంది. పని దొరకనినాడు కార్పొరేషన్ కుళాయి నీళ్ళే గతి.

పార్వతిని, ఆమె భర్తను శ్రీరామ్ రెండు మూడు సార్లు కలుసుకుని వివరాలు స్వయంగా సేకరించాడు. ఆమె విజయలక్ష్మి కూతురు, రాజుగారి మనవరాలే అని సందేహానికి అతీతంగా నిర్ధారించుకున్నాక వారిద్దరినీ తన ఇంటికి ఆహ్వానించి నగల ప్రస్తావన తీసుకువచ్చాడు. శ్రీరామ్ మనస్సులో గట్టి నమ్మకముంది – ఆమె ఖచ్చితంగా నగలు తీసుకోవడానికి నిరాకరిస్తుందని. రాజుగారి రక్తమే పార్వతిలోనూ వుంది. ఆ వంశం ఆత్మాభిమానానికి పెట్టింది పేరు. శ్రీరామ్ అంచనాలను తలకిందులు చేస్తూ పార్వతీ, ఆమె భర్తా ఆనందంగా నగలు తీసుకున్నారు.

అమ్మయ్య! నా బరువు ఇన్నాళ్ళకు తగ్గింది. ఏమైతేనేం నగలు రాజుగారి ఇంటి ఆడపిల్లకే దక్కాయి అనుకున్నాడు. ముప్పై అయిదేళ్ళ క్రితం ఆ నగలు విజయలక్ష్మి పుచ్చుకున్నా చివరకు ఈ అమ్మాయికి అవి దక్కేవి కదా! శ్రీరామ్ ఇలా తృప్తి పడ్డాడు.

పార్వతి, ఆమె భర్త శ్రీరామ్‌కు కృతజ్ఞతలు చెప్పి శెలవు తీసుకుని వెళ్ళిపోయారు. వెళ్ళిపోతూ పార్వతి వెనక్కి తిరిగి శ్రీరామ్‌కేసి చూసింది. ఆమె కళ్ళలోని భావాలు ఆమె భాషలో స్పష్టంగా చదవగలిగిన శ్రీరామ్ మనస్సు చివుక్కుమంది.

'మొత్తం నగలన్నీ ఇవేనా? నువ్వేమీ నొక్కేయలేదుగదా!'

ఈ సంఘటన జరిగి వారం రోజులయింది. అయినా శ్రీరామ్ దాని గురించే ఆలోచిస్తున్నాడు. చివరకు అతనికి ఒకటనిపించింది.

ఆత్మాభిమానం – వంశగౌరవం... వీటన్నిటి కంటె ఆకలి బలమైనది. దానిముందు ఏ శక్తీ నిలబడలేదు. అది కన్నబిడ్డల్ని కూడా అమ్మకానికి పెట్టగలదు.

పార్వతి ఆ నగలు తీసుకోవడానికి కారణం – ఆకలి.

విజయలక్ష్మి నగలు తిరస్కరించడానికి కారణం – ఆవిడకు ఆకలి అంటే ఏమిటో తెలియకపోవడమే!

కడుపు నిండినవాడు ఎన్నిధర్మపన్నాలు, సుభాషితాలైనా చెబుతాడు. ఆకలితో కడుపు కాలుతున్న వాడు నీతులు చెప్పగలిగితే అందులో, నిజాయితీ వున్నట్లే.

తన విషయానికి వస్తే ఆ నగలు తను ఎందుకు ఉంచేసుకోలేదు? పరాయి సొమ్ము స్వంతం చేసుకోవడం పాపం అని నేను చదివిన చదువు చెప్పడం వలననే ఇన్నేళ్ళూ శ్రమపడి ఆ నగలు అయినవాళ్ళకు చేర్చానా?... ఎందుకో ఇది నమ్మబుద్ధి కావడంలేదు.

ఒక వృద్ధుడు తనను నమ్మి, నగల బాధ్యత అప్పగించినందుకు ఆయనకు ద్రోహం చేయాలనే తలంపు రాలేదా? ఇది కొంతవరకు నిజం అయి వుండాలి.

నాలో ఏమూలో నేను ఒక సత్యసంధుడినని, నిజాయితీపరుడినని అనిపించుకోవాలనే ఆరాటం వుండి వుండాలి – కనీసం నా మనస్సును తృప్తిపరచుకోవడానికైనా!

ఇది చాలావరకు నిజం అయి వుంటుంది.

అసలు నిజం – ఆ నగల అవసరం నాకు లేకపోవడమేనేమో!

ఆకలి... దాని బాధ తనకు తెలియకపోవడమేనేమో!

పార్వతి స్థానంలో నేను వుంటే నగలు తిరిగి ఇచ్చేసేవాడినేనా... అనుమానమే!

